



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, సెప్టెంబరు 25, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 5 | వెల 4/-


## సుప్రీం ఉత్తర్వులు బేఖాతర్ చేస్తారా?

### 1999 గ్రూప్-2 రెవెన్యూ అధికారుల ఆవేదన

### సీఎస్ ఆదేశాలను అమలు చేయని సీసీఎల్ఏ



హైదరాబాద్ : 1999 గ్రూప్-2 నోటిఫికేషన్‌కు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రెవెన్యూశాఖ ఆమలు చేయడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. నాటి నోటిఫికేషన్ ద్వారా వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన ఫిర్యాదుపై కోర్టు విచారణ జరిపి 2015లో తీర్పును వెలువరించింది. సవరించిన జాబితా ప్రకారం ఉద్యోగాలు, సీనియారిటీ, పదోన్నతులు కల్పించాలంటూ ఇచ్చిన ఉత్తర్వులను రెవెన్యూ శాఖ బేఖాతర్ చేస్తోందంటూ 1999 గ్రూప్-2 నోటిఫికేషన్‌కు చెందిన కొందరు రెవెన్యూ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోర్టులో కేసులుండగా పదోన్నతులు ఎలా ఇస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీపీఎస్సీ 1999లో గ్రూప్-2 నోటిఫికేషన్‌ను జారీచేసింది. ఈ మేరకు 2005లో దాదాపు 2 వేలకు పైగా పోస్టులను భర్తీ చేసేందుకు అభ్యర్థులను ఎంపిక చేస్తూ జాబితాను రూపొందించారు. అయితే ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు దాదాపు 15 ఏళ్ల పాటు హైకోర్టు, సుప్రీం కోర్టులో కొనసాగింది. దీన్ని విచారణ చేసేందుకు వివిధ కమిషన్లను నియమించారు. ఆ కమిషన్లనివేదిక ఆధారంగా సుప్రీం కోర్టు చివరగా ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను సవరించాలంటూ 2015లో తుదితీర్పును వెల్లడించింది. ఆ మేరకు ఏపీపీఎససీ 2018లో సవరించిన కొత్త అభ్యర్థుల జాబితాను రూపొందించింది. దీంతో.. ఎక్సైయిజ్ ఎస్సైగా ఎంపికైన అభ్యర్థికి డిప్యూటీ తహశీల్దారుగా.. డిప్యూటీ తహశీల్దారుగా ఎంపికైన అభ్యర్థికి కో-ఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్‌గా ఇలా వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న వారి విషయంలో మార్పులు చేర్పులు జరిగాయి. ఆ మేరకు వివిధ శాఖల్లో పనిచేస్తున్న 19 మందిని రెవెన్యూ శాఖలోని డిప్యూటీ తహశీల్దార్ల పోస్టుకు ఎంపిక చేశారు. వీరంతా రెవెన్యూలో డిప్యూటీ తహశీల్దార్లుగా నియామకమయ్యారు. ఈ శాఖలో కొనసాగుతున్న దాదాపు 20 మంది అధికారులు ఇతర శాఖల్లోకి మార్చుతూ ఏపీపీఎససీ జాబితాను తయారు చేసింది. ఈ జాబితా ప్రకారం కొందరు ఏపీకి వెళ్తే, మరి కొందరు తెలంగాణలోకి వచ్చారు. ఇలా వచ్చిన వారిలో 2018లో తొమ్మిది మంది అధికారులు, 2021 మరో తొమ్మిది మంది డిప్యూటీ తహశీల్దారులుగా జాయిన్ అయ్యారు. అయినప్పటికీ వీరికి పదోన్నతులు ఇవ్వకపోవడంతో మళ్లీ వీరిలో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు 2018 నాటి జాబితా ప్రకారం సర్వీస్ సీనియార్టి, సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అర్హులైన అధికారులకు పదోన్నతులు ఇవ్వాలంటూ సీసీఎల్ఏను సీఎస్ సోమేశ్‌కుమార్ ఆదేశించారు. కోర్టు ఉత్తర్వులను ఆమలు చేసేందుకు 6 నెలల గడువివ్వాలంటూ సీసీఎల్ఏ కోరింది. ఈ గడువు సెప్టెంబరు 13తో పూర్తయింది. అయినప్పటికీ వీరికి పదోన్నతులు ఇవ్వలేదు. ఆర్డీవో క్యాడర్‌లో ఉండాల్సిన వీరు ప్రస్తుతం డిప్యూటీ తహశీల్దారులుగానే కొనసాగుతున్నారు.

**కోర్టు స్టేతో కొనసాగుతున్న అధికారులు**

2005 నాటి జాబితాలో డిప్యూటీ తహశీల్దార్లుగా ఎంపికైన కొందరు కోర్టు స్టేతో రెవెన్యూశాఖలోనే కొనసాగుతున్నారు. సవరించిన 2018 జాబితా ప్రకారం వీరు వివిధ శాఖల్లోకి వెళ్లాల్సి ఉన్నా వెళ్లలేదు. ప్రస్తుతం వీరంతా దాదాపుగా డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్నారు. వీరిలో కొందరు తాజాగా ప్రభుత్వం రెండు రోజుల కిందట స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు పొందిన జాబితాలో ఉండటం గమనార్హం.



## మా పాలనలో నిరుద్యోగిత లేదు

### ధరలు ఇంతగా పెరగలేదు

### ఐదారుగురు ధనికులకే బీజేపీ ప్రభుత్వం అనుకూలం

### రాహుల్‌గాంధీ విమర్శలు

తిరువనంతపురం, సెప్టెంబరు 24: కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ శనివారం బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. ప్రధాని మోదీ పదేపదే "కాంగ్రెస్ ఈ 70 ఏళ్లలో ఏం చేసింది?" అని అడిగే ప్రశ్నకు సూటిగా సమాధానమిచ్చారు. "మా 70 ఏళ్ల పాలనలో ఏనాడూ నిరుద్యోగిత ఇంతలా పెరగలేదు. ధరల పెరుగుదల ఈ స్థాయిలో లేనేలేదు" అని స్పష్టం చేశారు. తన భారత్ జోడో యాత్రలో భాగంగా శనివారం కేరళలోని చేర్తాలలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కేవలం ఐదారుగురు ధనికులకు అనుకూలంగా ఉందని.. మోదీ సర్కారుకు రైతులు, యువత, మహిళలపై పట్టింపే ఉండదని దుయ్యబట్టారు. "దేశాన్ని విభజిస్తే.. నిరుద్యోగ సమస్య పరిష్కృతమవుతుందనుకుంటున్నారా? విభజన వల్ల ఆస్పత్రులు, రహదారుల నిర్మాణం సాధ్యమా? చిన్నారులకు విద్యనందిస్తుందా?" అని ఆయన బీజేపీ సర్కారును నిలదీశారు. మోదీ మిత్రుడు, ఏ వ్యాపారంలోనైనా నియంతృత్వ ధోరణిలో ముందుకు సాగే గౌతమ్ అదానీ ప్రపంచంలోనే రెండో ధనికుడు అయితే ప్రయోజనం ఏమిటని నిలదీశారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ధనికుడు మనదేశంలోనే ఉన్నా.. మన ప్రజలు నిత్యావసరాలకు అధిక ధరలను చెల్లించాల్సి వస్తోందని గుర్తుచేశారు.

## చైనాలో సైనిక తిరుగుబాటు.. జిన్‌పింగ్ గృహ నిర్బంధం?



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను ఆ దేశ సైన్యం గృహనిర్బంధంలో ఉంచిందా? పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) ఇంచార్జి బాధ్యతల నుంచి కూడా తప్పించిందా? అంటే అవునంటూ పాశ్చాత్య మీడియాలో జోరుగా ప్రచారం సాగుతున్నది. చైనా సైన్యం జిన్‌పింగ్‌ను హౌజ్ అరెస్టు చేసిందని, పీఎల్ఏ బాధ్యతల నుంచి తప్పించిందని వార్తలు వస్తున్నాయి. ట్విట్టర్‌లోనూ పెద్ద ఎత్తున చర్చలు సాగుతున్నాయి. మరోవైపు గత గురువారం చైనా సైన్యానికి చెందిన భారీ కాన్వాయ్ దేశ రాజధాని బీజింగ్ దిశగా సాగుతున్నదని ప్రవాసంలో ఉంటున్న చైనా మానవ హక్కుల కార్యకర్త జెన్నిఫర్ జెంగ్ ఓ వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. దాదాపు 80 కిలోమీటర్ల పొడవున సైనిక వాహనాలు బీజింగ్ వైపు వెళుతున్నాయని తెలిపారు.

## బీజేపీకి జీ హుజూర్‌గా పంజాబ్ గవర్నర్ : ఆప్

చండీగఢ్, సెప్టెంబర్ 24: పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ బీజేపీ ఆజ్ఞలనే పాటిస్తున్నారని అధికార ఆప్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసేలా ఆయన వ్యవహరిస్తున్నారని మండిపడింది. ఈ నెల 22న అసెంబ్లీ స్పెషల్ సెషన్ నిర్వహణకు గవర్నర్ అడ్డు చెప్పటంతో గవర్నర్, ఆప్ మధ్య వివాదం రాజుకొన్నది. దీనిపై ఆ రాష్ట్ర మంత్రి అమన్ అరోరా మాట్లాడుతూ.. 75 ఏండ్ల స్వతంత్ర భారతంలో గురువారం విచారకరమైన ఘటన చోటుచేసుకొన్నదని తెలిపారు.

## బీజేపీ తుడిచి పెట్టుకుపోతుంది

### 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడిస్తాం: లాలూ



న్యూఢిల్లీ/పాట్నా: కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఆర్జేడీ అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్ విరుచుకుపడ్డారు. 'అమిత్ షా ఓ పిచ్చోడు. తెలివి తక్కువ వ్యక్తి. బీహార్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలాగైతే పీకిపారేశామో.. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆ పార్టీని ఓడిస్తాం' అని హెచ్చరించారు. ఆదివారం సోనియాగాంధీతో సమావేశమయ్యేందుకు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా లాలూ విలేకరులతో మాట్లాడారు. బీజేపీని అధికారం నుంచి తరిమికొట్టాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. బీహార్‌లో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు జంగిల్ రాజ్ గురించి మాట్లాడని అమిత్ షా.. ఇప్పుడు మాట్లాడుతున్నారని, అసలు జంగిల్‌రాజ్ గుజరాత్‌లో ఉన్నదని చురక అంటించారు.


Bky BC VOICE

బీసీ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో.... విజయదశమి శుభాకాంక్షలతో మీ ముందుకు రానున్న '

**బీసీ వాయిస్ ఛానల్** ను

ఆదరించండి...

ఆశీర్వదించండి


## పాట్నాలో ప్రధాని మోదీ హత్యకు పీఎఫ్ఐ కుట్ర



న్యూఢిల్లీ:బీహార్ రాష్ట్రంలోని పాట్నా నగర పర్యటన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని హతమార్చేందుకు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా కుట్ర పన్నిందని తాజాగా నేషనల్ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ (ఎన్ఐఏ) దర్యాప్తులో వెల్లడైంది. పీఎఫ్ఐ కార్యాలయాలు, నేతల ఇళ్లపై ఇటీవల ఎన్ఐఏ, ఈడీ చేసిన దాడుల్లో ఈ విషయం వెలుగుచూసింది. ఈ ఏడాది జులై నెలలో ప్రధాని మోదీ పాట్నా పర్యటన సందర్భంగా పీఎఫ్ఐ సభ్యులు దాడికి విఫలయత్నం చేశారని దర్యాప్తులో తేలింది.ప్రధానిపై దాడి చేసేందుకు పీఎఫ్ఐ పలువురు కార్యకర్తలకు శిక్షణ కూడా ఇచ్చారని వెల్లడైంది. ప్రధానితోపాటు యూపీలోని పలువురు ప్రముఖులపై దాడికి పీఎఫ్ఐ మారణాయుధాలు కూడా సమకూర్చుకున్నారని తేలింది.ఎన్ఐఏ, ఈడీలు దేశవ్యాప్తంగా 15రాష్ట్రాల్లో సోదాలు జరిపి 100 మందిని అరెస్ట్ చేసింది. ఈ ఏడాది జులై 12వతేదీన పాట్నాలో బీజేపీ ర్యాలీ సందర్భంగా పీఎఫ్ఐ నేతలు షఫీక్ పైత్ మోదీ హత్యకు పథకం రూపొందించారని తెలిసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపిన సోదాల్లో గత కొన్నేళ్లుగా పీఎఫ్ఐ, సంబంధిత సంస్థల ఖాతాల్లో రూ.120 కోట్లకు పైగా జమ అయినట్లు తేలింది.మత సామరస్యానికి భంగం కలిగించే ఉద్దేశ్యంతో పీఎఫ్ఐ సభ్యులు హత్రాస్‌కు వెళ్లారని దర్యాప్తులో వెల్లడైంది.మతపరమైన అల్లర్లను రెచ్చగొట్టడం, భయాందోళనలు సృష్టించడం, ఉగ్రవాద ముఠా ఏర్పాటుకు ప్లాన్ చేయడం, మారణాయుధాలు, పేలుడు పదార్థాల సేకరణ, సున్నితమైన ప్రదేశాల్లో ఏకకాలంలో దాడులు చేయడంలో పీఎఫ్ఐ తన సభ్యుల ద్వారా పాలుపంచుకున్నట్లు ఆధారాలు కూడా కేంద్ర ఏజెన్సీలకు అందాయి. మరో కేసులో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా ఆటంకాలు కలిగించాలనే ఉద్దేశంతో పీఎఫ్ఐ సభ్యులు శిక్షణ పొందారని ఎన్ఐఏకు ఆధారాలు లభించాయి.దీంతో పీఎఫ్ఐ కార్యకలాపాలపై కేంద్ర సంస్థలతో నిఘా వేయడంతో పాటు ఆ సంస్థను నిషేధించాలని కేంద్ర హోంమంత్రిత్వశాఖ యోచిస్తున్నట్లు సమాచారం.


## ఆహ్వానం

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. ఉమ్మడి జిల్లా కేంద్రాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ల నియామకం జరుగుతుంది. అనుభవం, అర్హత బట్టి వేతనం ఉంటుంది. మండల కేంద్రాలలో పనిచేయడానికి కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

91994922 2450



## భావన ఋషి పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం

హస్తినాపురం సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీ లో శనివారం నాడు భావన ఋషి పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమలో సంఘం అధ్యక్షులు సంగీశెట్టి ధనుజయ్ మాట్లాడుతు సెప్టెంబర్ 27 రోజు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నీ పురస్కరించుకొని భవనా ఋషి పద్మశాలి సంఘం ఘనంగా జరపాలని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్పొరేటర్ ఎల్బీనగర్ తెరాస ఇంచార్జ్ తదితరులను ఆహ్వానించాలని భవన ఋషి సంఘం అధ్యక్షులు సంగిశెట్టి ధనుంజయ్ కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేసినారు ఈ సమావేశానికి ఉపాధ్యక్షులు సుంకి సంతోష్ , ప్రధాన కార్యదర్శి వర్కాల కృష్ణ, కార్యదర్శి ఎర్ర మాద చిరంజీవి, కోశాధికారి సంగిశెట్టి భవాని , కార్యవర్గ సభ్యులు గంజి విజయ్, కొంగరి చంద్రమౌళి, వంగర వెంకటేశం, నామసదానందం సంఘం సభ్యులు పాల్గొన్నారు



## కలుషితమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు యోగ ప్రాణాయామాలు చేసినట్లయితే ఆరోగ్యంగా సుఖవంతమైన జీవితం

### శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కె పి హెచ్ బి సర్కిల్ : రమ్య గ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యములో ఈరోజు కె పి హెచ్ బి 3వ ఫేస్ రమ్య గ్రౌండ్ గణేష్ మండపంలో ఇంటర్నేషనల్ యోగ గురు శ్రీ మోర్ల రామకృష్ణ చే ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భముగా శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు మాట్లాడుతూ రమ్యా గ్రౌండ్లో ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఉచిత యోగ క్లాసులు జరుగుతాయని ప్రతి ఒక్కరు ఈ మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈరోజు మొదటి రోజు సభ్యులతో యోగాను ప్రారంభించారని, ప్రస్తుతం ఈ కలుషితమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు ఆసనాలు యోగ ప్రాణాయామాలు చేసినట్లయితే అందరూ ఆరోగ్యంగా సుఖవంతమైన జీవితాన్ని గడుపుతారని అన్నారు

## బతుకమ్మ సంబరాల లో విద్యార్థులు



చిట్యాల వార్తా మిర్రర్: నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని సెంట్ మేరీ పాఠశాలలో విద్యార్థినిలు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలతో ఆనందంగా బతుకమ్మ ఆడారు. అనంతరం పాఠశాల నిర్వాహకులు గట్టు అలెగ్జాండర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విలువైన అని కొనియాడారు. విద్యార్థుల్లో సంస్కృతి సంప్రదాయాలు చైతన్యపరిచేందుకు పాఠశా లలో బతుకమ్మ సంబరాలు నిర్వహించామని తెలిపారు. ఈ బతుకమ్మ సంబరాలలో విద్యార్థి విద్యార్థి నీల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి రెడ్డి, ఎరుకొండ పద్మ, స్వాతి, లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.



## నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించాలని సిపిఎం ధర్నా

కేంద్రప్రభుత్వం ,పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించటంలో పూర్తి గా విఫలం అయ్యిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య లు విమర్శించారు. చిట్యాల మండలం కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సందర్భంగా మాట్లాడుతూ జీయస్టీ పేరుతో ప్రజలందరి పై పన్నుల భారం వేయటం విచారకరమని అన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి అరూరి శీను,మండల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు,ఐతరాజు నర్సింహ,శీలా రాజయ్య,రుద్రారపు పెద్దులు,మెట్టు నర్సింహ,అక్కనపల్లి నాగయ్య,వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు యాదయ్య, పంది నరేష్,సుర్కంటి బుచ్చి రెడ్డి,దేశబోయ్న నర్సింహ,ఈసం రాజు,అరూరి శంభయ్య,చొప్పరి లింగయ్య పాల్గొన్నారు



## శాలివాహన సంఘానికి బెంచీలను అందజేత

సంస్థాన్ నారాయణపుర్, వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి: మండల కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘానికి బొడ్డుపల్లి గాలయ్య,చిలువేరు అంజయ్య వారి తండ్రి జ్ఞాపకార్థంగా కుమ్మరి శాలివాహన సంఘం కార్యాలయానికి టేబుల్లు దాతలుగా నిలిచారు. వారికి శాలివాహన కుమ్మరి సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరు అంజయ్య ,చిలువేరు వీరేశం, చిలువేరు అంజయ్య, చిలువేరు సంజీవ, అంజయ్య చిలువేరు కృష్ణ బొడ్డుపల్లి బిక్షమయ్య చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పూలనే పూజించే గొప్ప పండుగ బతుకమ్మ




మిర్యాలగూడ వార్త మిర్రర్ : డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ, ఆవాజ్ కమిటీ ,ఐద్వా ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో శనివారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. పట్టణములో బతుకమ్మలతో ర్యాలీగా బయలుదేరి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎండి అంజద్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయకులు మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిధం అనే నినాదంతో బతుకమ్మ సంబరాలను నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు, హత్యలు ఎక్కువయ్యాయని ఎన్ని చట్టాలు ఉన్నా వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాల లోపాలు ఉన్నప్పుడు చట్టాలు ఏ విధంగా అమలు అవుతాయని ప్రశ్నించారు. నేడు ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వాళ్లను ఇంట బయట అందరూ సహకారాలు అందిస్తే వారు రాణిస్తారని అన్నారు. ప్రపంచంలో జరిగే పండగలలో, జాతరలో పూలతో దేవుళ్ళను పూజిస్తే పూల ను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రాంతంలో ఉందని అటువంటి సంస్కృతిని కులమతాలకతీతంగా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకురాలు గాదె పద్మమ్మ ,వేములపల్లి మండల వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వదుద్, జగన్ ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శీను నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు వీరన్న, సూర్య, జ్యోతి ,శకుంతల ,రజనీ, సుజాత ,నాగమణి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెరాస పార్టీ అట్టడుగు స్థాయిలో బలోపేతం చేసేందుకు మరియు డివిజన్ స్థాయిలో పార్టీ కార్యక్రమాలు ఏర్పాటు కొరకై త్వరలో ఎమ్మెల్యే కె.పి వివేకానంద మరియు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసేందుకు ,129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి విచ్చేసి పార్టీ బలోపేతం కోసం దశ దిశ నిర్దేశించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పాలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఎత్తరీ మారయ్య మైనారిటీ నాయకులు రెహమాన్ మరియు తెలంగాణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నందనవనంలో చౌరస్తాలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ఎంఎల్ఏ వినతి



హస్తినాపురం సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం కాలనీ చౌరస్తాలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు టిఆర్ఎస్ ఏరియా కమిటీ మెంబర్ దయ్యాల వెంకటేష్ మాదిగ ఎంఎల్ఏ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నీ తన నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు నందనవనం కాలనీ భూపేష్ గుప్తా నగర్ ఇంద్రసేనారెడ్డి నగర్ వాంబే కాలనీ ఆదర్శ్ నగర్ కాలనీ హనుమాన్ నగర్ కాలనీ వాసులు ఇక్కడ బస్సు షెల్టర్ లేనందున కాలేజీ విద్యార్థులు స్కూల్ పిల్లలు ఉద్యోగస్తులు వృద్ధులు బస్ షెల్టర్ లేక ఎండకు వానకు నిలబడలేక ఇబ్బందులు పడుకున్నారని కాలనీవాసులు కోరగా ఎంఎల్ఏ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు జిహెచ్ఎంసి ఆర్టీసీ అండి తో మాట్లాడి వీలైనంత త్వరగా బస్ షెల్టర్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో భూపేష్ గుప్తా నగర్ టిఆర్ఎస్ నాయకులు దేరంగులకృష్ణ, హస్తినాపురం డివిజన్ ప్రెసిడెంట్ సత్యం చారి, కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ అనిత, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మేడి యాదగిరి, గొడ్డలి కృష్ణ, సి మధు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు ప్రజలు సహకరించొద్దు

### వారోత్సవాల సందర్భంగా మండలంలో విస్తృత తనిఖీలు

### అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ చల్లా రాజు




టేకుమట్ల వార్త మిర్రర్ : ప్రభుత్వ నిషేధిత అసాంఘిక శక్తులైన మావోయిస్టులకు టేకుమట్ల మండల గ్రామాలలోని ప్రజలెవరూ సహకరించొద్దని, టేకుమట్ల ఎస్ఐ చల్ల రాజు కోరారు. శనివారం టేకుమట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 27వ తేదీ వరకు మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని..ఎవరు కూడా మావోయిస్టులకు సహకరించద్దని, మావోయిస్టు పార్టీకి గతంలో ఆకర్షితులై సానుభూతిపరులుగా ఉన్న వ్యక్తులు ఎవరైనా మావోయిస్టు పార్టీకి సహకరిస్తే కఠినమైన చర్యలను తీసుకుంటామని, అలాంటి వ్యక్తులకు చట్ట పరిధిలో శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా టేకుమట్ల మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేసి, వాహనాల పత్రాలు సరిగా లేని వ్యక్తులకు జరిమాణాలు విధించి, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించి వదిలివేసినట్లు తెలిపారు. మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తులకు పారితోషికం ఇస్తూ వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ చల్లా రాజు తెలిపారు.

## హైదర్‌నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి నా వంతు కృషి చేస్తా

### కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 హైదర్ నగర్ : శుభోదయ కాలనీ లో రూ.11.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ, శుభోదయ కాలనీ సిసి రొడ్డు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది అని, అలానే హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి నా వంతు శాయ శక్తుల కృషి చేస్తానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అదే విదంగా సిసి రోడ్డు పనులలో జాప్యం లేకుండా, త్వరితగతిన సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, జిహెచ్ఎంసి అధికారులకు, కాంట్రాక్టర్కు తగు సూచనలు చేసిన నార్నె శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాంట్రాక్టర్ బాబురావు, కాలనీ వాసులు సుధాకర్ రెడ్డి, కొండప నాయుడు, వెంకటేష్, సంపత్, నవీన్, సతీష్, వంశీ, రాజేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ మండల ఇంచార్జుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కుత్బుల్లాపూర్ : మునుగోడు ఉప ఎన్నిక ఇంఛార్జులను ప్రకటించిన ఉప ఎన్నిక స్టీరింగ్ కమిటీ చైర్మన్ జి.వివేక్ వెంకటస్వామి చౌటుప్పల్ మండల ఇంచార్జుగా బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నిమతులయ్యారు మరియు చౌటుప్పల్ సహా ఇంచార్జులుగా జిట్టా బాల కృష్ణ రెడ్డి, కె. రాములు లను నాంపల్లి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మునుగోడు ఉపఎన్నిక స్టీరింగ్ కమిటీ సమావేశమై, మునుగోడు నియోజక వర్గంలోని ప్రతి మండలానికి ఇంఛార్జులను ప్రకటించింది.



## దేశంలో అత్యధిక మంది పేదలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### మాజీ కార్పొరేటర్ తెరాస సీనియర్ లీడర్ కేఎం గౌరీష్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 131 డివిజన్ కార్పొరేట్ కార్యాలయం లో మాజీ కార్పొరేటర్ తెరాస సీనియర్ లీడర్ కేఎం గౌరీష్ చేతుల మీదుగా నూతనంగా మంజూరు చేసిన ఆసరా పెన్షన్ కార్డులను అందజేసారు ఈసందర్భంగా తెరాస సీనియర్ లీడర్ కేఎం గౌరీష్ మాట్లాడుతూ దేశంలో అత్యధిక మంది పేదలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. వృద్ధులు, వికలాంగులతో పాటుగా వితంతువులు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బోదకాలు బాధితులకు పెన్షన్లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఇంటికి పెద్ద కొడుకుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వృద్దులకు పెన్షన్ ఇస్తున్నారు. ఇప్పటికే మన రాష్ట్రంలో 35 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కాలర్ షిప్ అనేది ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అమనగల్లు ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి రాజీవగాంధీ చౌరస్థలో బైటాయించడం జరిగింది ఈ సంధర్భంగా నగర కార్యదర్శి గోరటి భరత్ మాట్లాడుతూ స్కాలర్షిప్స్ అనేది ప్రభుత్వ భిక్ష కాదు అది విద్యార్థుల హక్కు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర కీలకమైనది అటువంటి విద్యార్థులపై ప్రభుత్వం కక్షపూర్వకంగా వ్యహరించడం సరికాదు అన్నారు ఈ కార్యక్రమానికి డీజే వైఎం రాష్ట్ర అధ్యక్షులు బాను ప్రకాష్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాధిష్ సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లండం మల్లేష్, పూర్వ నాయకులు ఎర్రవోలు మహేష్, నగర కమిటీ నాయకులు శేఖర్, శ్రీధర్ , భరత్ ,అంజి సురేష్,శివ చారి, రాము తదితరులు పాల్గొన్నారు



## శాలివాహన సంఘానికి బెంచీలను అందజేత

సంస్థాన్ నారాయణపుర్, వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి: మండల కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘానికి బొడ్డుపల్లి గాలయ్య,చిలువేరు అంజయ్య వారి తండ్రి జ్ఞాపకార్థంగా కుమ్మరి శాలివాహన సంఘం కార్యాలయానికి టేబుల్లు దాతలుగా నిలిచారు. వారికి శాలివాహన కుమ్మరి సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరు అంజయ్య ,చిలువేరు వీరేశం, చిలువేరు అంజయ్య, చిలువేరు సంజీవ, అంజయ్య చిలువేరు కృష్ణ బొడ్డుపల్లి బిక్షమయ్య చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఎంఎస్ స్కూల్ ఎలక్షన్స్ లో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే వివేకానంద్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: గాజులరామారం పరిధిలోని పిపి నగర్ ఏఎంఎస్ స్కూల్ లో ఈ నెల 19న జరిగిన స్కూల్ ఎలక్షన్స్ లో 10వ తరగతి విద్యార్థులు శైబుద్దిన్ హెడ్ బాయ్ గా, నజీర్ ఉన్నిస హెడ్ గర్ల్ గా గెలుపొందిన సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను అభినందించారు బాడ్జిలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సయ్యద్ రషీద్, స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మౌలిక వసతుల కల్పనకు ఎల్లవేళలా కృషి చేస్తా : ఎమ్మెల్యే కేపి వివేకానంద్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జయదర్శిని ఎంక్లేవ్ కు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో మంచినీటి పైపులైన్లు మరియు కమిటీ హాల్ నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ రెడ్డి, సెక్రటరీ మహేందర్ రెడ్డి, ట్రెజరర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన నూతన సంక్షేమ సంఘం సభ్యులు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీకి చెందిన సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ నివాసం వద్ద సభ్యులందరూ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐకమత్యంతో ఉంటూ ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని అన్నారు. ప్రెసిడెంట్ రమణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర రావు, సెక్రెటరీ రమేష్, ట్రెజరర్ బీమ్ జీరం, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంప్రసాద్ రావు మరియు స్థానిక డివిజన్ మహిళ అధ్యక్షురాలు సంధ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కుత్బుల్లాపూర్ సర్కిల్ : నియోజకవర్గం చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు మరియు టీఆర్ఎస్ నాయకులు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా వివిధ ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# ఘనంగా ఇంటింట పోషణ సంబురాలు, అక్షరాభ్యాసం, అన్న ప్రాసన

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ లో జాతీయ పోషకాహార వారోత్సవాలు హాజరైన దుండిగల్ ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణికృష్ణ

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 దుండిగల్ సర్కిల్ : జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల మహిళలు, చిన్నారులతో శంభీపూర్ లోని ఫంక్షన్ హాల్లో ఇంటింట పోషణ సంబురాలను ఘనంగా నిర్వహించారు. దుండిగల్ మున్సిపల్ ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణికృష్ణ ముఖ్య అతిధిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం, అన్న ప్రాసన చేయించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అదేవిధంగా అత్తా కోడళ్ళకు నిర్వహించిన వంటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ తహసీల్దార్ భూపాల్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, అర్కల అనంతస్వామి, భరత్, సూపర్వైజర్ స్పందన, అంగన్ వాడి టీచర్లు లలిత భాయ్, శంబిపూర్ స్రవంతి, సరిత, పద్మ , అండాలు దుండిగల్ సెక్టార్ అంగన్ వాడి కార్యకర్తలు, తెరాస కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి లేని ఆసుపత్రులు సీజ్

### హుజూర్ నగర్ లో వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు



సూర్యాపేట సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లాలోని అనుమతులు లేని ఆసుపత్రులను సీజ్ చేస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రానున్న పది రోజుల్లో అన్ని ఆసుపత్రులు పరిశీలిస్తున్నట్లు ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సరైన పత్రాలు , ఆస్పత్రి సంబంధించి పూర్తి వివరాలు తనిఖీ బృందాలకు ఇవ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైద్య సేవలలో నాణ్యత కొరకు , రోగులకు కల్పించాల్సిన పూర్తిస్థాయి సేవలు, ఆస్పత్రిలో అందుతున్న సౌకర్యాలు , రిజిస్ట్రేషన్ వివరాలు , ఉండాల్సిన సర్టిఫికెట్లు పరిశీలించనున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా హుజూర్ నగర్ లోని ఆక్సిజన్ హాస్పిటల్ ను మూసివేశారు. ఆసుపత్రిలో వైద్యుడు లేకుండా రోగులను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అనుమతులు లేని ముందుల షాపు నిర్వహణ , రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోకపోవడం, రికార్డులు లేకపోవడం ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్యగౌడ్ జిల్లా మేనేజర్ భాస్కర్ రాజు, మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి గజగంటి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

# కోటి మంది ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**ప్రకృతి ని ఆరాధించే పండుగ బతుకమ్మ**

**టీఆర్ఎస్ పాలనలో మహిళలకు గౌరవం**

**ఈ బతుకమ్మ చీరలకు రూ. 339.73 కోట్ల ఖర్చు**

**తెలంగాణ ఆడ బిడ్డల కు దసరా కానుక బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : శాంతి సామరస్యానికి,పరమత సహనానికి మహిళలు అందరూ కలిసి జరుపుకునే బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఉండాలనే ఉద్దేశ్యతోనే ముఖ్యమంత్రి కేసీఆర్, ఆడపడుచులకు చీరల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో దేవరకొండ మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ఇస్తున్న దసరా కానుక 14348 మందికి చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....బతుకమ్మ చీరల కార్యక్రమంతో నేతన్న జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపడం జరిగింది అని ఆయన అన్నారు. బతుకమ్మ కానుక చరిత్రాత్మకం అని ఆయన అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. కోటి మంది తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన తెలిపారు. మనదైన సంస్కృతి , ప్రకృతి ని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ జాతికి మాత్రమే సొంతం అని ఆయన అన్నారు. పాలనలోనే మహిళలకు సముచిత గౌరవం దక్కిందని అన్నారు. వారి అభ్యున్నతికి దేశం లో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమ ప్రాధాన్యమిస్తున్నదని ఆయన చెప్పారు. 2014 కు ముందు గతం లో పాలించిన పాలకులు ఏ మత సంప్రదాయాలను, సంస్కృతుల ను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన హెద్దేవా చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలు మన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమని ఆయన అభివర్ణించారు. 2014 కు ముందు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలు లేవన్న ప్రజల ను ప్రేమించే ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాకే ఈ పథకాలు వచ్చాయన్న విషయాన్ని గమనించాలి అని కోరారు.. ప్రజల పై ప్రేమ ఉన్నప్పుడే అటువంటి పథకాలు వస్తాయన్న మంత్రి మోడీ సొంత రాష్ట్రం లో ప్రజలు తెలంగాణ తరహా పథకాల కోసం డిమాండ్ చేస్తున్నారన్నారు.. ఆ కారణం తోనే టిఆర్ఎస్ ప్రభుత్వం పై మోడీ ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పూనుకుంటుందని ఆయన ఆరోపించారు. సంవత్సరం (24) విభిన్న డిజైన్లు (10) రకాల ఆకర్షణీయమైన రంగులలో మొత్తం (240) రకాల త్రెడ్ బోర్డర్ (దారపు పోగుల అంచుల) తో చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. 92.00 లక్షల రెగ్యులర్ చీరలకు అదనంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలో వయోవృద్ధ మహిళలు ధరించే 9.00 మీటర్లు పొడవు గల చీరలు 8 లక్షల చీరలు అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ బతుకమ్మ చీరలకు రూ. 339.73 కోట్ల ఖర్చు చేస్తుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య, ఎంపీడీఓ శర్మ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను,వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,మునికుంట్ల విద్యావతివెంకట్ రెడ్డి,కావాటి అంజి,ఎన్నిమల్ల నిర్మల,నోముల మల్లేష్,వాడిత్య డిప్ల,నోముల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

**పాఠశాల లో ఏఎన్ఎం ను పూర్తిస్థాయి నియమించాలి**

**గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామవత్ అంజయ్య నాయక్**

దేవరకొండ సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామం వద్ద ఉన్న గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను శనివారం నాడు తెలంగాణ గిరిజన సమాఖ్య, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలను పరిశీలించడం జరిగింది. అనంతరం గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామవత్ అంజయ్య నాయక్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పాఠశాలలోని తరగతిగలను,వసతి గృహాల్లోని వంటగదులను మరుగుదొడ్లను,హాస్టల్ గదులను,పాఠశాల పరిసరాలను,వంట సామాగ్రి ఉంచిన స్టోర్ ను పరిశీలించి విద్యార్థినిలు ఎదుర్కొన్న సమస్యలను వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది కొన్ని మౌలిక వసతులు ప్రభుత్వం నుంచి కల్పించాలని పాఠశాలల్లో పూర్తిస్థాయి ఏఎన్ఎం ను నియమించాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు దాదాపుగా 500 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఇరుకైనటువంటి భోజనశాల ఉన్నది కావున విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన భోజనశాల ఏర్పాటు చేయాలని వారి దృష్టికి వచ్చిన సమస్యలను పై అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి నూనె రామస్వామి,డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరు వెంకట్రాములు, ఏఐఎస్ఎఫ్ దేవరకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు నల్లగాసు సైదులు,పెనివెల్లి శివ, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు రమావత్ దేవిలాల్, నాయకులు అలమొని మల్లయ్య, రామవత్ మాలిక్,శివ తదితరులు పాల్గొన్నారు.



## చెవిలో పూలతో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు

సూర్యాపేట సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : గెలిపించిన ప్రజల కోసం వార్డు లలో మౌలిక సదుపాయాల కోసం కేటాయించే నిధుల కొరకు న్యాయపోరాటం చేస్తాం. మేధావులారా ఆలోచించండి పట్టణ ప్రజలారా మా యొక్క పోరాటానికి మీరే అండగా నిలవాలి . ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తే వార్డ్ అభివృద్ధి కి ప్రతి కౌన్సిలర్ సుమారు 30 లక్షల పని చేయవచ్చు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి మున్సిపాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాల కొరకు కేటాయించిన నిధులు ఈరోజు వరకు సుమారు 6 కోట్ల 73 లక్షలగా నిలువలు ఉన్నాయి . ఇట్టి నిధులను మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి . 28 వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలకి కేటాయించాల్సిన బాధ్యత కౌన్సిల్ పై ఉన్నది . కానీ ప్రస్తుత హుజూర్ నగర్ చైర్ పర్సన్ మరియు అధికారులు కలెక్టర్ వద్ద ఎమర్జెన్సీ పనుల పేరుతో ఎటువంటి తీర్మానాలు లేకుండా ఎటువంటి పనులను చేయకుండా ఎం.బి రికార్డ్ లేకుండా నిధులను గత మూడు సంవత్సరాలుగా కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేశారు. ఇప్పటికైనా ఈ నిధులు దుర్వినియోగం కాకుండా లికౌన్సిల్ తీర్మానాన్ని ఏర్పాటు చేసి వార్డు అభివృద్ధి కొరకు నిధులను కేటాయించాల్సిందిగా ప్రతిపక్ష కౌన్సిలర్లు గా ప్రజల తరఫున త్వరలో పోరాటానికి సిద్ధమవుతున్నామని సోమవారం నుండి కార్యాచరణ మొదలు పెడుతున్నామని తెలియజేస్తూ..ఇట్టి పోరాటానికి ప్రజల మద్దతు చాలా అవసరం మేధావులార....ఆలోచించండి ప్రజలారా చైతన్యవంతం కావాలి.. అని వారు పిలుపునిచ్చారు . అనంతరం మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రంగారావు హామీతో వారికి వినతి పత్రాన్ని అందజేసి నిరసన కార్యక్రమాన్ని విరమింపజేయడం జరిగింది. 23 వార్డ్ కౌన్సిలర్ జక్కుల వీరయ్య కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సంపత్ రెడ్డి, రాజా నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ వెంకటేశ్వర్లు, సరిత వీరారెడ్డి, వేముల వరలక్ష్మి నాగరాజు



## గుజ్జుల శంభిరెడ్డి మృతి బాధాకరం: ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి : గుజ్జుల శంభిరెడ్డి మృతి బాధాకరమని హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మేళ్లచెరువు మండలం వేపలమాదరం గ్రామానికి చెందిన గుజ్జుల శంభిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందినవారు. శనివారం వారి దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైతం కల్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు



## ఆదర్శ పాఠశాలల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

నేరడుగొమ్ము సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : నేరడు గొమ్ము మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఆదర్శ పాఠశాలలో శనివారం రోజు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది.విద్యార్థులతో పాటుగా మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేయడం విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ గురించి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు బిక్కు నాయక్ శ్రీకాంత్, బి.బి.జాన్,సుజాత,వెంకటేశం, పురుషోత్తం, ఆంజనేయులు, సైదులు, రంగారెడ్డి,సునీత, శ్రీను, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు : దేవరకొండ డిపో మేనేజర్

దేవరకొండ సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామ సమీపంలోని బీసీ గురుకుల పాఠశాల నుంచి శనివారం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ తెలిపారు.దసరా పండుగ సందర్భంగా సెలవులు ఇవ్వడంతో గురుకుల పాఠశాలల్లో సుదూర ప్రాంతాలైన మిర్యాలగూడ, నల్గొండ ప్రాంతాల నుంచి విద్యార్థులు ఎక్కువగా ఉన్నందున పాఠశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.వెంటనే స్పందించి విద్యార్థులు వారి తల్లిదండ్రుల సౌకర్యార్థం ప్రత్యేకంగా పాఠశాలల వద్దకు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




## అయోధ్య చేరుకున్న మహా పాదయాత్ర

### సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ

### సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మర్క సురేష్ సగర 41 వ రోజు అయోధ్య కు చేరుకున్న సందర్భంగా అయోధ్య లో సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం తరపున హాజర్కె సురేష్ సగర ని ఘనంగా సన్మానిస్తున్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్,. జాతీయ అధ్యక్షులు శ్రీరాల శ్రీరాములు కోశాధికారి నలుబాల భిక్షపతి సగర జాతీయ ఉపాధ్యక్షులు వెంకట్రావ్ సగర రాష్ట్ర యువజన సంఘం కోశాధికారి సందు పట్ల రాము సగర కార్యనిర్వాహక కార్యదర్శి మహేందర్ సగర. కరీంనగర్ జిల్లా ప్రెసిడెంట్ ప్రసాద్ సగర హిమేంద్ర సగర నలబల భిక్షపతి లావణ్య శ్రీరామ్ ఈ సన్మాన సభలో పాల్గొన్నారు



## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన సంఘ సేవకులు పాపిశెట్టి రాము

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రాథమిక ఎస్సీ కాలనీ ఆ మండలంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాలు భాగంగా సాయిరాం మెడికల్ షాప్ సంఘ సేవకులు పాపిశెట్టి రాము పాల్గొని విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు సందర్భంగా అందులో భాగంగా చిత్తరంజన్ దాస్ విద్యార్థులను తన గాన మాధుర్యంతో ఉత్తేజ గీతాలతో అలరించాడు ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఎల్ చైర్మన్ అమీనా బేగం ప్రధానోపాధ్యాయులు. పి వెంకటేష్. డి మల్లేష్.. గీత. ప్రేమలత. పాషా. విజయ్. తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి ఫిష్‌హబ్‌గా తెలంగాణ రాష్ట్రం

### దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వందశాతం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ : ఎమ్మెల్యేరవీంద్ర కుమార్



కొండ మల్లేపల్లి సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకుల చెరువులో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ 9లక్షల ఉచిత చేపలను వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది అని,అందులో భాగంగానే మత్స్యకారుల జీవనోపాధి కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46 వేల చెరువులు, రిజర్వాయర్లల్లో ఉచిత చేప పిల్లలను వదులుతున్నట్టు ఆయన తెలిపారు.నియోజకవర్గంలో కోటి ఉచిత చేప పిల్లలను వదలనున్నట్లు ఆయన తెలిపారు.పెరిగిన చేపలను అమ్ముకునేందుకు సబ్సిడీపై లగేజీ ఆటోలు, మోపెడ్ బైక్‌లు, పరికరాలు కూడా ప్రభుత్వం అందజేస్తుంది అని పేర్కొన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వందశాతం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని ఆయన స్పష్టం చేశారు.చేపల పెంపకం కోసం సీడ్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. చేప పిల్లలను వందశాతం సబ్సిడీతో చెరువులు, కుంటల్లో వదిలేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని ఆయన అన్నారు.రైతు బంధు,రైతు బీమా దేశానికి ఆదర్శం అని అన్నారు. అభివృద్ధి లో, సంక్షేమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు లక్ష రూపాయలు,వృద్ధులకు తదితరులకు ?2016, వికలాంగులకు ?3016 పింఛన్లు ఇస్తూ ఆత్మవిశ్వాసం నింపాడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దాస్రు నాయక్,రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనవత్ రాంబాబు నాయక్,సర్పంచు నేనావత్ అంజలిరాంబాబు,రమావత్ తూలిసిరామ్,వెంకట్ రెడ్డి, నేనావత్ మధు,శంకర్ నాయక్, రమావత్ శ్రీనునాయక్, రమేష్,దిప్ల,బోడ్డుపల్లి కృష్ణ,శక్రు నాయక్,రూప్ల నాయక్,బాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు...

## సెప్టెంబర్ 28న భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు

దేవరకొండ సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ఐ వెంకట్ కి భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ....భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర ఎంతో కీలకమైందని మనందరికీ విధితమే. అంతటి మహోన్నతనమైన భగత్ సింగ్ చరిత్ర యావత్తు సమాజానికి తెలిసే విధంగా పాఠ్యాంశంలో ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా లిఖించడంతో పాటు భగత్ సింగ్ జయంతి(సెప్టెంబర్ 28), వర్ధంతి(మార్చి 23)లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని,భగత్ సింగ్ కి భారతరత్న ప్రకటించాలని,భగత్ సింగ్ జీవిత చరిత్రని పాఠ్యాంశాల్లో చేర్చాలి,తెలంగాణ ప్రభుత్వం భగత్ సింగ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి,భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ఆక్ట్ (బిఎన్ఈజీఏ) ఏర్పాటు చేయాలి వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు నల్లగాసు సైదులు పెనివెల్లి శివ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనమల్ల సాయి నాయకులు రమావత్ మాలిక్ పి శివ ఎన్ నరేష్ ఉన్నారు.



# దేవరకొండ మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తా

### మిషన్ భగీరథ ద్వార గ్రామాల్లో సురక్షితమై త్రాగు నీరు .. గ్రామాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కేసీఆర్ విశేష కృషి : ఎమ్మెల్యే రవీంద్రకుమార్




దేవరకొండ సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానాని దేవరకొండ శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ మండలం సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ......మిషన్ భగీరథ ద్వార గ్రామాల్లో సురక్షితమై త్రాగు నీరు అందించడం జరుగుతుంది అని ఆయన గుర్తు చేశారు.ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేయాలి ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత పల్లెలన్నీ క్రమక్రమంగా ప్రగతి పథంలో పయనిస్తున్నాయని చేస్తున్నారఅన్నారు.గ్రామాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కేసీఆర్ విశేష కృషి అన్నారు.స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.గ్రామాలలో అధికారులు తిరిగి సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆయన కోరారు.కరెంట్ లేని తాండలు లేకుండా చేయడం ప్రభుత్వం లక్ష్యం అని ఆయన అన్నారు.గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.గ్రామాలలో పెండింగ్ ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి సూచించారు.పనులలో అధికారులు అలసత్వం వహించ వద్దు అని అన్నారు.అధికారులు ప్రజల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజా ప్రతినిధులు తమ గ్రామాలకు అభివృద్ధి కోసం అడిగే పనులను తప్పకుండా చేయాలని ఆయన అన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, అధికారులు ప్రతి ఒక్కరు తమ యొక్క విద్యుక్త ధర్మాన్ని పాటించాలని ఆయన అన్నారు. మండలానికి సంబంధించి అన్ని విధాలుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో దేవరకొండ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,మార్కెట్ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, ఎంపీడీఓ శర్మ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు...



## రామంతపూర్ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే : చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ : హబ్సిగూడ చౌరస్తా లోని టెస్ట్ ఆఫ్ ఇండియా హోటల్లో రామంతాపూర్ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సురేష్ గౌడ్ మాట్లాడుతూ. డిగ్రీ పూర్తయిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు అనంతరం డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేశారు పలు అంశాలలో గెలిచిన క్రీడాకారులకు జ్ఞాపకాలను అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అబ్బాస్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందచేసిన కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మౌనిక-విష్ణువర్ధన్ రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందచేస్తున్న ఉచిత స్కూల్ యూనిఫామ్స్ ను ఈరోజు భౌరంపేట్ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మౌనిక-విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు అందచేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కొరకు తెరాస ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు విద్యార్థులందరు చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మంచిగా చదివే విద్యార్థులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రామిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేసయ్య, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి.. సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ

### విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి, వార్త మిర్రర్: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నుండి బతుకమ్మ పండుగ ప్రారంభం సందర్భంగా ప్రజలకు ,యావత్ మహిళ లోకానికి మంత్రి సబితా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు మహిలందరూ అందరూ కలిసి తీరొక్క పూలు.. తీరొక్క రంగులతో ఆడుకునే గొప్ప పండగ బతుకమ్మ అని మంత్రి చెప్పారు.దేశంలోనే కాదు ప్రపంచంలోనే పూలను పూజించి, ప్రకృతి ని ప్రేమించే గొప్ప బతుకమ్మ లాంటి పండుగలు లేవన్నారు. ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందని టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్నారని, రాష్ట్ర పండుగగా గుర్తించామని చెప్పారు. ప్రతి ఏటా బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ సంవత్సరం కోటి చీరలను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ పండుగను ప్రజలందరు వేడుకగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.మహిళలకు ఒక అన్న లాగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిరు కానుక అందిస్తున్నందుకు మహిళల తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి ధన్యవాదాలు తెలిపారు.



## నేతాజీ యువజన సంఘం యువకులకు 42 వేల చెక్కును అందజేసిన ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బదునాపూర్ గ్రామ నేతాజీ యువజన సంఘం యువకులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల డీజే బాక్స్ లు కొనుగోలుకు 42 వేల రూపాయల చెక్కు ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేయడం జరిగింది.అడిగిన వెంటనే కాదనకుండా యువకుల మనోభావాలను అర్థం చేసుకుని సహకరించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కు గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గన్నోజు సత్యం, వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్ ,చంద్ర శేఖర్, రాఘవేందర్, శివ ,శేఖర్, శ్రీశైలం బదనాపూర్ గ్రామ యువకులు పాల్గొన్నారు



## మహా పడిపూజ లో పాల్గొన్న జెడ్పిటిసి దశరథ్ నాయక్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని సలార్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ మేరామయాడి మహా పడిపూజ కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ మీరమయాడి మాలలు వేయడం చాలా సంతోషంగా ఉందని ఇదేవిధంగా యావత్ తెలంగాణ గిరిజన జాతికి సేవాలాల్ మహారాజ్ మేరామ యాడి యొక్క గొప్పతనం తెలియజేసేలా చాటి చెప్పాలని తెలిపారు. అనంతరం జడ్పిటిసి మాల మీద ఉన్న స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రియా రమేష్ సర్పంచ్ విజయలక్ష్మి శంకర్ మాజీ ఎంపీపీ సువాలి పంతు వార్డు సభ్యులు శ్రీను, బావోజి భోజ్య మహారాజ్, నాయకులు దశరథ్ యాదగిరి రెడ్డి జైపాల్ శ్రీను గోపాల్ జగన్ దాస్య చందు ఫకీరా పాండు స్వాములు తదితరులు పాల్గొన్నారు



## జిల్లా పరిషత్ మూడు లక్షల నిధ్రతో పనులు ప్రారంభించిన జడ్పిటిసి అనురాధ పత్యా నాయక్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో శెట్టిపల్లి వయా గౌరారం, ఆకుతోటపల్లి ముదివెన్ గ్రామాల మధ్యన గుంతల మయంగా మారిన రోడ్డు మార్గం గ్రామాల ప్రజల వినతి మేరకు జిల్లా పరిషత్ నిధులనుండి 3 లక్షల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించిన సంగీక సంక్షేమం స్టాండింగ్ కమిటీ చైర్మన్ జడ్పీటీసీ అనురాధ పత్యా నాయక్, ఈ కార్యక్రమంలో అమంగల్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నిట్ట నారాయణ, శెట్టిపల్లి సర్పంచ్ గోదాదేవి సత్యం, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వినోద్,ఉప సర్పంచ్ వెంకటేష్,వెంకటయ్య,రమేష్,రమేష్ నాయక్, కాలే విక్రమ్ వెంకటపురం శివ, వినోద్ రెడ్డి,దినేష్ కుమార్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు



## జూనియర్ కాలేజీలో జాతీయ సేవా పథకంపై అవగాహన

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులకు జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కళాశాలలో రష్యా ఉక్రెన్ దేశాల యుద్ధం వల్ల ప్రపంచ దేశాలపైన ఆర్థిక ప్రభావం అను అంశంపై వ్యాసరచన .ఉపన్యాసం పోటీలను నిర్వహించారు.అలాగే ఎన్ఎస్ఎస్ ఆవిర్భావం గురించి ఎన్ఎస్ఎస్ అంటే జాతీయ సేవా పథకం కింద ప్రసిద్ధి చెందిందని తెలియజేశారు.వాటి లక్ష్యాలు, విధివిధానాలు, విద్యార్థుల పాత్ర వంటి అంశాల గురించి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ బి.మాతేశ్వరి వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి ఎం. మాధవి, ఉప్పల ముత్యాలు,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## MLC గారిని కలిసిన పోలేపల్లి. సింగంపల్లి గ్రామపంచాయతీ ల రైతులు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : కల్వకుర్తి నియోజకవర్గం.రంగారెడ్డి జిల్లా. అమనగల్లు మండలంలోని పోలేపల్లి. సింగంపల్లి మీదుగా పోయే కాలువలో రైతులు కె ఎల్ ఐ భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం ప్రభుత్వం నుంచి ఇప్పించాలని ఈరోజు గౌరవ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ని కలవడం జరిగింది.అంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.వారి సమస్యలను త్వరలో పరిష్కారం అయ్యేవిదంగా చూస్తానని ఎమ్మెల్సీ అన్నారు

## ఏకలవ్య విద్యాలయంలో మంచినీటి సదుపాయం కల్పించిన ఐక్యత ఫౌండేషన్

**చదువుతోనే సమాజంలో మార్పు ఐక్యత ఫౌండేషన్..**

**విద్యార్థుల అండగా ఐక్యత ఫౌండేషన్**



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం గుండాల గ్రామంలో నిర్మించినటువంటి ఏకలవ్య విద్యాలయంలో విద్యార్థులకు మంచినీటి ప్లాంటును ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకలవ్య విద్యాలయంలో మంచి నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపుల భిస్తుందని ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి సుహాసిని కృష్ణారెడ్డిలు అన్నారు వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన ఏకలవ్య విద్యాలయంలో విద్యార్థులకు తాగు నీటి శుద్ధి కేంద్రం లేకపోవడంతో విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఒక లక్షాయాభై వేల రూపాయల తో విద్యాలయంలో మంచి నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినారు శనివారం.ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి .సుహాసిని కృష్ణారెడ్డి గుండాల.గ్రామ సర్పంచ్ మైసయ్య రిజినల్ కోఆర్డినేటర్ నాగార్జున. ప్రిన్సిపాల్ సరస్వతి తో కలిసి మంచి నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి సుహాసిని కృష్ణారెడ్డిల మాట్లాడుతూ కళాశాలలో పాఠశాలలో మౌలిక వసతుల సదుపాయాలకు .ఐక్యతా ఫౌండేషన్ కృషి చేస్తుందని పేర్కొన్నారు విద్య వైద్యం ఉపాధి మౌలిక సదుపాయాలకు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు ప్రతి విద్యార్థి .చిన్నప్పటినుండే చదువుల్లో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు అంతకుముందు ఏకలవ్య విద్యాలయం ఉపాధ్యాయులు విద్యార్థులు అధ్యక్షులు సుంకిరెడ్డి సుహాసిని కృష్ణారెడ్డిల కు పుష్పగుచ్ఛమిచ్చి ఘనస్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో నాయకులు.పర్వత్ రెడ్డి పారిశ్రామికవేత్త. వర ప్రసాద్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు.రమేశ్ నాయక్ .కొండల్ .గోపాల్ నాయక్ .రవీందర్ చంద్రశేఖర్ .రాహులు తో పాటుతదితరులు ఉన్నారు

## పాల్వాయి స్రవంతిని గజమాలతో స్వాగతం పలికిన గిరిజనులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : కేంద్ర రాష్ట్ర పాలకులు కలిసి చేస్తున్న మోసపూరిత పాలనలో దగా పడుతున్న ప్రజలంతా ఐక్యమై ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నన్ను అధిక మెజారిటీతో గెలిపించాలని పాల్వాయి స్రవంతి అన్నారు. మండలం లోని చిల్లపురం,కొర్ర తండా,డాకు తండా,దుబ్బ తాండ ల లో పర్యటించిన ఆమెను మంగళ హారతితో,గజ మాలతో సత్కరించారు.ఈ మండలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు తప్ప తెరాస బీజేపీ చేసిన పని ఏముందని ప్రశ్నించారు.పదవి కాలం పూర్తి కాకుండానే రాజీనామా చేసి 22,000 కోట్ల రూపాయల మైనింగ్ కాంట్రాక్ట్ పనులకు ఒప్పందం చేయనుకోని మనల్ని మోసం చేసారని అన్నారు.ప్రతి పేద వాడికి ఇండ్ల స్థలాలు,పక్కా గృహాలునిర్మించి ఇచ్చిందని, భూములు లేని గిరిజనులకు, దళితులకు భూ పట్టాలు ఇచ్చి, అభిరుద్ది నిధులు కేటాయించిందని అన్నారు. పాల్వాయి గోవర్ధన్ రెడ్డికి మునుగోడు ప్రజలకు విడదీయలేని అనుబంధం ఉందని, అయన నడిచిన బాటలో నేను నడుస్తానని, మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదిస్తూ గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రములో రాసమళ్ళ యాదయ్య, మందుగుల బాలకృష్ణ,అక్బర్ అలీ, ఏపూరి సతీష్,మెరుగు జంగయ్య,కొర్ర శంకర్ నాయక్, గిరి, బండి యాదయ్య, శ్రీకాంత్,లింగంపల్లి జలేందర్, మెరుగు యాదగిరి,నాగేంద్ర బాబు,కరంటోతూ లక్ష్మి, లచ్చిరాం,బాలకృష్ణ, యాదయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలీలకు టికెట్ ఇవ్వకుంటే మాలో ఒకరిని దింపుతాం



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : పద్మశాలీలకు టికెట్ ఇవ్వకుంటే మాలో ఒకరిని నిలబెడతామని పద్మశాలి యువజన సంఘం నాయకులు అన్నారు.మండల కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న స్వామి,సురేపల్లి జవహర్, విడెం సాయి కిషోర్ ఆధ్వర్యంలో మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో సమావేశన్నీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పెండం ధనంజయ్,మునుగోడు పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు దోర్నాల గజేందర్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలో దాదాపుగా 40 వేల పైచిలుకు ఓట్ల ఉన్న పద్మశాలియులకు టికెట్ ఇవ్వలని లేనిపక్షంలో మేమే ఒక పద్మశాలి ఇండిపెండెంట్ అభ్యర్థిని బరిలోకి దింపుతామని అన్నారు. అలాగే మునుగోడు నియోజకవర్గం లో మా జనాభా ను తక్కువగా చేసి చూపెడుతున్న వారిని మేము హెచ్చరిస్తున్నామన్నారు. మా పద్మశాలియులు అత్యధిక జనాభా కలిగిన పద్మశాలి సామాజిక వర్గానికి మునుగోడు ఉపఎన్నికలో అవకాశం కల్పించాలని లేనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగం కృష్ణ,విడం వినోద్, సంగిశెట్టి నరేష్,గర్దసు రాఘవేంద్ర,సింగం భాస్కర్, సురపల్లి ప్రశాంత్,వంగరి కృష్ణ ప్రసాద్,బడుగు వెంకటేష్, వర్కల శ్రవణ్ కుమార్,పున్న సత్యం, గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## అధికార పార్టీలో బీసీలకు ఎమ్మెల్యే సీటు అడిగే అర్హత లేదా..

**టిడిపిలో నాడు గౌరవం టిఆర్ఎస్ ప్రభుత్వంలో నేడు అవమానం**

**అధికార పార్టీలో ఎమ్మెల్యే సీటు అడిగితే అవమానిస్తారా..**

**టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్.**



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : తెలుగుదేశం పార్టీ నాడు అధికారంలో ఉన్నప్పుడు మునుగోడు లో బీసీలకు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి గౌరవించిందని నేడు అధికార పార్టీలో బీసీ లు ఎమ్మెల్యే సీటు అడుగుతే సభలు సమావేశాలకు పిలవకుండా అవమానపరుస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురంలో విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో 90% పైగా పేదవర్గాలు ఉన్నారని ఆ వర్గాల నుంచి ఎమ్మెల్యే సీటు అడగడమే నేరంగా టిఆర్ఎస్ భావిస్తుందన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది బడుగు బలహీన వర్గాలు నాయకులు పనిచేసిన వారికి టికెట్ అడిగే అర్హత కూడా లేదా అని ప్రశ్నించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది ఇతర వర్గాల వారు పోటీపడిన గెలుపు ఓటమితో సంబంధం లేకుండా పోటీచేసిన మూడు పర్యాయాలు బీసీ లకు ఎమ్మెల్యే సీటు ఇచ్చి ప్రోత్సహించిందని అన్నారు. అధికార పార్టీ సభలు సమావేశాలకు పిలవకుండా రాజకీయాలకు దూరం పెడుతున్నారని ఈ ప్రాంత ప్రజలు గమనించాలన్నారు . రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన తెలుగుదేశం పార్టీకి పేద వర్గాలకు విడదీయరాని బంధం ఉందని.పేద వర్గాలకు వేదికైన తెలుగుదేశం పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసుకుని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు.బీసీ లను విస్మరించి అవమానించి అనిచివేయాలని ప్రయత్నం చేస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్.టీ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి కొలను వేణుగోపాల్ రెడ్డి,నాయకులు సామా రాంరెడ్డి,రేవనపల్లి గోపాల్,బోడిగె నరసింహ,నీళ్ల జంగయ్య,గంటిల రాములు,పగిల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు



## ల్యాండ్ మార్క్ -2 కాలనీ లో పర్యటించిన కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 కుత్బుల్లాపూర్ నియోజక వర్గం : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని ల్యాండ్ మార్క్-2 కాలనీలోభౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కాలనీ సభ్యులతో కలిసి పర్యటించి కాలనీలో ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా కాలనీలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సెక్రటరీ మంచిరాజు శ్రీనివాస్, సభ్యులు డాక్టర్ ప్రేమ్ కుమార్, బందారి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సంఘనికి స్థలం కేటాయించాలని సర్పంచ్‌కి వినతి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి ని, పాలకవర్గ సభ్యులని నాయి బ్రాహ్మణ మండల భవనం నిర్మాణం కొరకు మండల కేంద్రంలో 200 గజాల స్థలాన్ని కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు,సర్పంచ్ మాట్లాడుతూ మండలం స్థాయిలో 2200 జనాభా ఉన్న నాయి బ్రాహ్మణులకు కుల సంఘం సమావేశాలకు స్థలం లేక చాలా ఇబ్బందులకు కాకుండా తక్షణమే మండల నాయి బ్రాహ్మణుల కోసం గ్రామ కంట భూమిని కేటాయించేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి సికిలమెట్ల ప్రభాకర్, శ్రీనివాస్ ,రమేష్, యాదయ్య, ప్రసాద్, శశికాంత్ ,మధు, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన 40 మంది యువకులు

### గోలి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర నాయకులు తెరాస పార్టీ.. గులాబీ తోనే అభివృద్ధి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ లోని గోలి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో టిఆర్ఎస్ లో చేరిన ఆమనగల్లు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు 40 మంది యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గోలి శ్రీనివాస్ రెడ్డి గులాబీ జెండాతోనే ఘనమైన అభివృద్ధి తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అమనగల్లు మున్సిపాలిటీ:– రాష్ట్ర ప్రజలకు గులాబీ జెండా కొండంత అండగా నిలుస్తుందని తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అమంగల్ మున్సిపాలిటీకి చెందిన బిజెపి కాంగ్రెస్ నుంచి దాదాపు 40 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గోలి శ్రీనివాస్ రెడ్డి వారికి టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, పార్టీలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జోగు వీరయ్య, ఎంపిటిసి లచ్చిరం నాయక్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుర మల్ల సుభాష్, గుమ్మకొండ రాజు, రూపం వెంకన్న, సతీష్, శివ, గుజ్జరి గోపి, రవి, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం

చౌటుప్పల్,వార్త మిర్రర్ : గ్రామాభివృద్ధికి దివిస్ పరిశ్రమ అందిస్తున్న ఆర్థిక సహకారం అభినందనీయమని ఎల్లగిరి, సర్పంచ్ రెక్కల ఇందిరా, ఎనగంటి తండా నరసింహ నాయక్, అన్నారు. చౌటుప్పల్ మండలంలోని ఎల్లగిరి – ఎనగంటి తండా,గ్రామాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.2,24,171/– రూపాయల విలువ చేసే నోట్ బుక్స్,స్కూల్ బ్యాగ్,వాటర్ బాటిల్స్,షూస్,హార్లిక్స్ ప్యాకెట్లను దివిస్ పరిశ్రమ యాజమాన్యం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని దివిస్ పరిశ్రమ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని పాఠశాలలకు అందిస్తూ,విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాదేవి భాస్కర్ రెడ్డి దివిస్ ఇంచార్జ్ వెంకటరాజు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 50 పూర్తి ఇండ్ల నిర్మాణానికి చేయూత

### ఉప్పల వెంకటేష్ జడ్పిటిసి .. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మాణం అవుతున్న 50 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన 1) గుంత చెన్నమ్మ ఇంటి నిర్మాణానికి సిమెంట్ ఇటుక డేస్ట్, తన ట్రస్ట్ ద్వారా ఇప్పించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన గుంత చెన్నమ్మ కుటుంబ సభ్యులు లివెంకటేశ్ అన్నకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ గ్రామ ఉపసర్పంచ్ అజీజ్ నాయకులు వద్దే రాజు తదితరులు పాల్గొన్నారు




## గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ పాలన

రేగొండ : వార్త మిర్రర్ : గ్రామాల అభివృద్ధి ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. రేగొండ మండలంలోని రేగొండ, తిరుమలగిరి, పెద్దపల్లి, నారాయణపూర్, రెడ్డి పూర్, బాగిరిపేట, రామన్నగూడెం, తండా, దుపెల్లపల్లె, కొడవటంచ, కాకర్లపల్లె, మడతపల్లి, జూబ్లీ నగర్, పొనగల్లు, గ్రామాల్లో అర్హులైన వారికి పింఛన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ. గత ప్రభుత్వాల పాలనతో చూసుకుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. చిన్న తండాల గ్రామపంచాయతీలుగా మార్చి గ్రామాలలో కొత్త పాలన సౌలభ్యం కల్పించారన్నారు. పెద్దపల్లి గ్రామంలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు .5 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. రేగొండ మండల కేంద్ర గ్రామ పంచాయతీకి 10 లక్షలతో అంతర్గత రోడ్లు పనులకు నిధులను మంజూరు చేశారు. తిరుమలగిరి కొత్తపల్లె రేగొండ పెద్దపల్లి నారాయణపూర్ గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, పున్నం లక్ష్మి రవి, మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, సీనియర్ నాయకులు ఉమేష్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు మహేందర్ జి ,వైస్ ఎంపీపీ కందూరి ఉమారాణి, విద్యాసాగర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ విజన్ రావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాప రెడ్డి, గోరుకొత్తపల్లి సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల రవి సామ్రాట్, ఎంపీటీసీ మైస సుమలత బిక్షపతి, ఎంపిటిసి ప్రతాప్ రెడ్డి, ఎంపిటిసి బోట్ల కవిత, సర్పంచులు నిశ్రీధర్ రెడ్డి, ప్రియాంక ,రత్నాకర్, రాణి, మధుసూదన్ రెడ్డి , శ్వేత, స్వర్ణలత, సుధాకర్, వై నాలా నరేష్, జూపాక కిరణ్, పోలేపాక రాజు. గంజి రజనీకాంత్, పటేల్ శంకర్, నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ మహిళలందరికీ చీర సారే అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. అర్హులందరికీ ఇళ్ల పట్టాలు మంత్రి మల్లారెడ్డి

జవహర్ నగర్ వార్త మిర్రర్ : సంస్కృతి సంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రం నిలయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చమకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యక్రమంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి మంత్రి చమకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆడపడుచులందరికీ చీరను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగని, ఆడబిడ్డలకు కానుక అందించడంతోపాటు చేనేత కార్మికులకు ఉపాధి చూపాలన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీకి చేస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకంతో నిరుపేద మహిళలు సైతం బతుకమ్మ పండుగకు కొత్త చీరలు కట్టుకొని మురిసిపోతున్నారని అన్నారు. పూలనే దేవతగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో తప్ప ప్రపంచంలో మరెక్కడ లేదని ఆయన అన్నారు. బతుకమ్మ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపడుచులకు పెద్దన్నగా బతుకమ్మ పండుగకు సారేగా చీరను కానుకగా అందిస్తూ గొప్ప లౌకిక వాదిగా పేరుగాంచారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అందుతున్నాయని ఆయన అన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. జవహర్ నగర్ లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి 58 59



జీవో ప్రకారం ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి కార్పొరేటర్లు ఆలూరి సంగీత, కారింగుల నిహారిక గౌడ్, జిట్టా శ్రీవాణి, బల్లి రోజా శ్రీనివాస్ గుప్తా, మెట్టు ఆశ కుమారి, సంగారెడ్డి శారద, పల్లపు రవి, గండి రామచందర్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, జమాల్పూర్ నవీన్ కుమార్, ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవరకొండ ఫోటోగ్రాఫర్స్ & వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన పీసీసీ డెలిగేట్ సభ్యులు డాక్టర్ రవి నాయక్

### ఫోటోగ్రాఫర్ కు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటా: డాక్టర్ రవి నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 24 వార్తా మిర్రర్ : చిన్ననాటి జ్ఞాపకాలను మళ్లీ నెమరు వేసుకునేలా ఫోటో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫోటోగ్రఫీ మిత్రులకు వాళ్ల జీవనోపాధి పెంపొందేల ఒక మంచి పథకం తీసుకురావాలని దేవరకొండ నియో జకవర్గం పిసిసి డెలిగేట్ మెంబర్ %ఎ% ఆర్ఎన్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రవి నాయక్ అన్నారు..దేవరకొండ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ని శనివారం నాడు వైష్ణవి ఫంక్షన్ హాల్లో నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో దేవరకొండ మండల అధ్యక్షుడు మేదరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎండి సలీం, కోశాధికారి కర్నాటి నరేష్, ఉపాధ్యక్షులు కానుగుల ఆంజనేయులు, కలారి సందీప్, సహాయ కార్యదర్శి పులిజాల భాస్కర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో వచ్చిన వారు మాట్లాడుతూ దేవరకొండలో ఎన్నికలు లేకుండా అందరూ ముక్తకంఠంతో ఎన్నుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫర్ల రాబోవు రోజులలో నూతనంగా ఎన్నుకోబడిన వారు అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. పదవి విరమణ పొందిన వారికి చిరు సత్కారం చేశారు వారు చేసిన పనులను గుర్తించి సత్కరించి వీడ్కోలు తెలిపారు.. ఫోటోగ్రఫీ అసోసియేషన్ లో మెంబర్షిప్ లేనివారు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. మెంబర్షిప్ కార్డులో కుటుంబ భరోసా చాలా ముఖ్య పాత్ర పోషిస్తుందని శ్రీమన్నారాయణ తెలిపారు. అనంతరం అమరులైన ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫర్ల జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేత చింతపల్లి ఫోటోగ్రాఫర్స్ అండ్ అసోసియేషన్ వారికి 30 వేల నగదు కప్పును, రన్నర్పుగా నిలిచిన నాగర్ కర్నూల్ టీం కి 15 వేల నగదు కప్పును డాక్టర్ రవి నాయక్, దేవరకొండ స్పోర్ట్స్ అధ్యక్షులు ఎన్విటి, ఫోటోగ్రఫీ కమిటీ సభ్యులు అందజేశారు.. ఈ సందర్భంగా డాక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ జీవితం అనునిత్యం ఉరుకులపరుగుల, అలసత్వం లేని ప్రపంచంలో ఉంటారు. దేవరకొండ ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వారికి ఏ కష్టం వచ్చినా డాక్టర్ రవి నాయక్ అనే వ్యక్తి ముందుంటాడని ఆయన అన్నారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ చేపట్టబోయే నిర్మాణ బిల్డింగ్ కు తన సాయం ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కృష్ణ, గౌరవ సలహాదారు

పున్న రామకృష్ణ, కార్యదర్శి సమదం జయరాం, జిల్లా కోశాధికారి నీల సంజీవ్ కుమార్, దేవరకొండ మండల, చింతపల్లి మండల, కొండమల్లేపల్లి మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# బిజెపిలో భారీ చేరిక

చౌటుప్పల్ వార్త మిర్రర్: శనివారం చౌటుప్పల్ మండలం దేవరమ్మ నాగారం గ్రామాలోని ముదిరాజ్ కులానికి చెందిన 30 కుటుంబాలను జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో కండువా కప్పి బిజెపి పార్టీలో చేర్చుకున్నారు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గోని శంకర్ మండల పార్టీ అధ్యక్షుడు రెక్కల సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య దూడల బిక్షం గౌడ్ ఉబ్బు వెంకటయ్య కొయ్యడ సైదులు గౌడ్ గుజ్జల సురేందర్ రెడ్డి ఏనుగు సుధాకర్ రెడ్డి ఊడుగు యాదయ్య బిజెపి గ్రామ నాయకులు సూరుగు శ్రీనివాస్,సురుగు మల్లేష్, పులిగిల్ల శ్రీనివాస్, రేవెల్లి సత్యనారాయణ,సిలువేరు రమేష్,లింగస్వామి,గట్టు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



## జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ను కలిసిన మంగళపల్లి ఆమనగల్ యువకులు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 24 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి అమనగల్ మండలం మంగళపల్లి గ్రామం నుండి ఉప్పల చారిటబుల్ ట్రస్టు సేవా కార్యక్రమాలు చూసి 30 మంది యువకులు ఉప్పల వెంకటేష్ నాగిళ్ళ జగన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ దేరంగుల మహేష్ చెన్నమోని వెంకటేష్ కటికం రామస్వామి కటికం గణేష్ పవన్ కళ్యాణ్ గన్నోజు సతీష్ ఓర్సు వెంకటేష్ బండ్ల శివ వరికుప్పల మల్లేష్ శ్రీకాంత్ వంశీ గండికోట శ్రీను సపంగి శ్రీశైలం గండికోట మహేష్ గండికోట శివ పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేత

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన మైనార్టీ మహిళ అనారోగ్య కారణముల చేత మరణించగా వారి కుటుంబ దయనీయ పరిస్థితిని గమనించిన స్థానిక కౌన్సిలర్ శ్రీమతి బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్ మునుగోడు మాజీ శాసన సభ సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి తక్షణమే



రూ.10000/– లు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి భవిష్యత్తులో ప్రభుత్వం నుండి తగినన్ని సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమములో శ్రీ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షులు, శ్రీ ముత్యాల ప్రభాకర్ రెడ్డి టిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు, శ్రీ పోలోజు శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ 10వ వార్డు అధ్యక్షులు, ఎస్.కె ఖదీర్, ఎండి చాంద్ పాషా, ఆర్ మల్లేషం వార్డు ప్రజలు పాల్గొన్నారు



## ఆడపడుచులకి బతుకమ్మ చీరలు పంపిణీ

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల పట్టణ మున్సిపల్ పరిధిలోని పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బతుకమ్మ పండుగ సందర్భగా కానుకగా ఇస్తున్నటువంటి చీరలను మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ఆడపడుచులకు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో డిఈ విశ్వేశ్వర రావు,కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల,తాడూరి శిరీష పరమేష్,సందగళ్ల విజయ, కామిశెట్టి శైలజ,నాయకులు బత్తుల స్వామి, ఆర్ పి సిబ్బంది పాల్గొన్నారు

# నాణ్యత లేని బతుకమ్మ చీరలు...పంపిణీపై మహిళలు ఆగ్రహం

### కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ వార్తా మిర్రర్ : మహిళలను అవమాన పరిచే విధంగా నాణ్యత లేని బతుకమ్మ చీరలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భవాని నగర్ సంక్షేమ భవనం పంపిణీ కేంద్రం వద్ద ఆయన బతుకమ్మ చీరల నాణ్యత గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం నాణ్యత లేని బతుకమ్మ చీరలను ఇస్తూ హిందూ సమాజాన్ని, మహిళలను చిన్న చూపు చూస్తుందని మండిపడ్డారు. ఇతర మతాల పండుగలకు ఎటువంటి రుజువు లేకుండా దుస్తులు ఇస్తారని ఎంతోమంది నిరుపేద కుటుంబాల ఆడపడుచులు ఉన్నారని రేషన్ కార్డులో పేరు ఉంటేనే చీరలు ఇస్తామని సాకు చెప్పడంతో చాలా మంది మహిళలు పంపిణీ కేంద్రాల నుండి వెనుతిరిగి వెళ్ళిపోతున్నారన్నారు. ఎన్ని సార్లు రేషన్ కార్డుల కొరకు అర్జీ పెట్టుకున్న అవి మంజూరు కావని తెలిపారు. చేనేత చీరలు ఇస్తున్నామని గొప్పగా చెప్పి నాణ్యత లేని సిల్క్ చీరలు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం పై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యంజాల సురేష్, భీమనపల్లి సిద్దు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038